# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితకంటి చికిత్స శిబిరం

**పలమనేరు, పెన్ పవర్, ఆగస్టు 24**

గంగవరం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ సేవాకేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిభిరానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరాన్ని పలమనేరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జయశంకర్ తండ్రి స్వర్గీయ రామమూర్తి జ్ఞాపకార్థం నిర్వహించినట్లు ఆయన వివరించారు.ఈ శిబిరానికి మొత్తం 65మంది నేత్ర సంబంధ భాదితులు హాజరుకాగా అందులో 15మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు తెలిపారు. ఇందులో సెక్రటరీ మహమూద్,ట్రెజరర్ పుగలేంది,శ్రీపురం సీతారామయ్య మరియు సభ్యులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

## నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# పిల్లల ఆహార విషయంలో రాజీ వద్దు

## మన బిడ్డలు లాగే చూడండి -బొజ్జల బృందమ్మ హెచ్చరిక









**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 24**

వసతి గృహాల్లో ఉన్న పిల్లలను మన పిల్లలు లాగే చూసుకోవాలే కానీ ఏదో వారికి వండామా వడ్డించామా అన్న ధోరణితో వ్యవహరిస్తే చర్యలు తప్పదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హెచ్చరించారు. ఆదివారం రేణుగుంట లోని బీసీ వసతిగృహంతో పాటు విమానాశ్రయంలో ఉన్న గురుకుల పాఠశాలలో కూడా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించిన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకుండా పరిపూర్ణమైన ఆరోగ్యకర ఉత్పత్తులను అందిస్తున్నాయని, అయితే నిర్వాహకులు నాణ్యతతో కూడిన వంట వండియడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. మరొకమారు తాను ఇక్కడికి ఏదో ఒక రోజు తనిఖీకి వస్తానని అప్పుడు కూడా ఆహారం ఇలానే ఉంటే తీవ్రమైన చర్యలు తప్పదని హెచ్చరించారు. పిల్లలకు మంచి ఆహారం అందించడంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు బాబు, రవి, కన్నన్ రెడ్డి, దినేష్, మేరీ, జయ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చదివి డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయునికి సన్మానం



**పలమనేరు,పెన్ పవర్, ఆగస్టు 24**

రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలో జరిపిన మెగా డీఎస్సీ ఉపాధ్యాయుల పోటీ పరీక్షలో ప్రతిరోజు గ్రంథాలయానికి విచ్చేసి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదువుకొని జీవశాస్త్ర ఉపాధ్యాయుడుగా జిల్లాలో 19వ ర్యాంకును సాధించిన రంగనాథను పట్టణ గ్రంథాలయ అధికారి హేమకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డీఎస్సీ నందు ఎంపికైన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ.. గ్రంథాలయానికి రావటం వలన అనేకరకాల పోటీ పరీక్షలకు సంబంధించి నటువంటి పుస్తకాలను చదివి ఈ పోటీ పరీక్షకు సంసిద్ధమయ్యానన్నారు.కావున ప్రతివిద్యార్థి, నిరుద్యోగ యువత గ్రంథాలయం ఉపయోగించు కుంటే విజయం మనదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, తెలుగుసాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు, విజయ్ కుమార్,ప్రధానోపాధ్యాయులు,రచయిత జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి,జిల్లా జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి మిఠాయి యుగంధర్,జిల్లా రైతు సంఘం నాయకులు ఉమాపతి నాయుడు, మల్లిచెట్ల దేవేంద్ర మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# చినుకు పడితే నరకయాతన..జగనన్న లేవుట్ వాసుల ఆవేదన

**గూడూరు, పెన్ పవర్,ఆగస్టు 24**

తిరుపతి జిల్లా గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామ రామలింగయ్య కాలనీ సమీపంలో ఉన్న జగనన్న లేఅవుట్‌లో 40 ఇళ్ళకు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇంకా 60%--%70 ఇళ్ళు నిర్మాణంలోనే ఉన్నాయి. అయితే రోడ్లు, కాలువలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చినుకు పడితే రోడ్లు బురదమయంగా మారి పిల్లలను స్కూల్‌కి పంపడం కష్టమవుతోంది. కొత్తగా ఇళ్లు నిర్మించుకోవాలన్నా, ట్రాక్టర్లు రవాణా కావాలన్నా ఇబ్బందులు తప్పడం లేదనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి స్వగృహంలో కాలనివాసులు అర్జీ సమర్పించారు. ఈ అంశం పై స్పందించిన ఆమె వెంటనే సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.



# ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారిచే క్రీడా దుస్తులు పంపిణీ

**శ్రీకాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 24**

బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఈనెల 29 30 31 తేదీలలో ప్రకాశం జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. వీరి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు కావలసిన క్రీడా దుస్తులు పసుపులేటి కోదండరామయ్య, పసుపులేటి పార్థసారథి ఇవ్వడం జరిగింది. వారు క్రీడాకారుల ఉద్దేశిస్తూ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి రాష్ట్ర స్థాయిని ఉంటే జాతీయ స్థాయికి ఎదగాలని మహిళలు అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలని క్రీడా ఉద్యోగ విద్య అన్ని రంగాల్లోనూ ఉండాలి అన్ని వీరికి మా ట్రస్ట్ నుంచి ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావు చిత్తూరు జిల్లా బాల్పేట అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ వెంకట స్వామి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబరు ఏడవ తేదీన పలమనేరులో

# మరో గ్రంథాలయ ఉద్యమం

## అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా పుస్తకంతో నడక కార్యక్రమం

**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 24**

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని పుస్తక పఠనంపై విస్తృత ప్రచారం కలిగించడానికి రానున్న సెప్టెంబరు 7వ తేదీన పుస్తకంతో నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలమనేరు రచయితల సంఘం సంయుక్త కార్యదర్శి జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మిఠాయి యుగంధర్ బాబు, గ్రంథాలయ అధికారి హేమకుమార్,తెలుగు సాహిత్య సంస్కృతి సమితి అధ్యక్షులు పి. తులసినాధం నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు డాక్టర్ వి.ఆర్.రాసాని ముఖ్య అతిథిగా పాల్గొంటారని,ఆయన చేతుల మీదుగా పిల్లలకు తెలుగు భాషా సంస్కృతి,బాల సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు అందచేస్తారని నిర్వాహకులు తెలిపారు.ప్రజలకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను, ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు పుస్తకాలను చేతబట్టుకొని పుస్తకంతో నడక కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. సమాజాన్ని మార్చేది, మనుషుల్ని మంచిగా మలచేది,ప్రశాంతతని, ఉత్తేజాన్ని,ఎరుకని కలిగించేది పుస్తకమే కాబట్టి పాఠకులు రచయితలు పాల్గొని పుస్తకంతో నడక కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.గ్రంథాలయంలో ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో గ్రంథాలయ అధికారి హేమకుమార్,పండిత పరిషత్ ఉపాధ్యాయులు హైదర్, గ్రామసేవాసమితి, శివాడి ధనుంజయులు, శ్రీపురం నాగమణి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున శ్రీపురం సీతారామయ్య,పలమనేరు ప్రకృతి నిర్వాహకులు డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, రచయితలు దోర్నాధుల సిద్ధార్థ చంద్రశేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.కుప్పం రెడ్డమ్మ పురస్కారం గ్రహీత లక్ష్మీ శ్రీనివాస్ కవితా సంపుటి ఎప్పుడొస్తుందో ఏడుగురు కథా రచయితల కథా సంకలనం సప్తస్వాలు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రంథాలయంలో నిర్వహించారు.



# ఫిట్ ఇండియా సన్ డే విత్ సైకిల్ కార్యక్రమాన్ని నిర్వహించిన తిరుపతి పోలీసు







**తిరుపతి/పెన్ పవర్/ ఆగస్టు 24**

జిల్లా ఎస్పీ శ్రీ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్, గారి ఆదేశాలతో శ్రీ కే రవి మనోహరచారి అదనపు ఎస్పీ గారి పర్యవేక్షణలో ఫిట్ ఇండియా సన్ డే విత్ సైకిల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిట్ ఇండియా- ఫైట్ ఒబిసిటీ కార్యక్రమాన్ని పూర్ణకుంభం సర్కిల్ నుంచి చింతలచేను, పద్మావతి నగర్ సర్కిల్, శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు రెండు కిలోమీటర్లు పోలీసు సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అదనపు ఎస్పీ శ్రీ రవిమనోహరచారి గారు మీడియా తో మాట్లాడారు. ఇది ఎంతో స్ఫూర్తితో చేసినటువంటి కార్యక్రమం అన్నారు. పోలీసులలో క్రమశిక్షణ ఉండాలని... ప్రతి రోజు కూడా ఈ ఎక్స్ సైజ్ కంటిన్యూ చేయాలన్నారు. పిట్ ఇండియా- ఫైట్ ఒబిసిటీ అనే కార్యక్రమం ప్రభుత్వం ఎర్పాటు చేసిందన్నారు.సమయ పాలన తెలియకుండా ఆహారం తీసుకోవడం వల్లన పోలీసులలో ఎక్కువ శాతం ఒబిసిటి వస్తుందన్నారు. పోలీసులు ఎ సమయంలో ఎక్కడ ఉంటామో కూడా తెలియని పరిస్థితి అని... అందువల్లన ఆహారం సక్రమంగా తీసుకోకపోవడం వల్లనే ఒబిసిటీ సమస్య వస్తుందన్నారు.మనలో ఉన్న ఒబిసిటీ సమస్యను కొంత వరకు కంట్రోల్ చేయాలంటే సైకిలింగ్ తో పాటు వ్యాయామం చాలా ముఖ్యమన్నారు.ప్రతి రోజు క్రమం తప్పకుండా ఎక్స సైజ్ చేస్తే... చాలా ఆరోగ్యం ఉంటామన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ క్రైమ్స్ నాగభూషణం గారు మాట్లాడుతూ... పోలీసులందరూ ఎంతో క్రమశిక్షణతో ప్రతిరోజు కూడా ఎక్స్ సైజ్ లు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఇప్పుడు ఎక్కువ శాతం చిన్నవయస్సులోనే హార్ట్ ఎటాక్ లు రావడం చాలా భాదకలిగిస్తుందని.. అలాంటి వాటి నుండి బయటపడాలంటే ఎక్స సైజ్ చాలా ముఖ్యమన్నారు. మన కుటుంబాలు సంతోషంగా ఉండాలంటే... దైనందిన జీవితంలో ఎక్స్ సైజ్ కూడా భాగం కావాలన్నారు.అప్పుడే ఫట్ ఇండియా- ఫైట్ ఒబిసిటీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ క్రైమ్స్ నాగభూషణం గారు మాట్లాడుతూ పోలీసులందరూ ఎంతో క్రమశిక్షణతో ప్రతిరోజు కూడా ఎక్సర్సైజ్ లు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హార్ట్ ఎటాక్ లు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం అదనపు ఎస్పీ క్రైమ్స్, డిఎస్పీలు శ్రీ భక్తవత్సలం, మేడం శ్రీలత, శ్రీ. చంద్రశేఖర్ ఆర్మడ్ రిజర్వుడ్, సి.ఐ.లు శ్రీ.ప్రకాష్, శ్రీ.శ్రీనివాసులు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని వాల్మీకులారా ఏకంకండి!

**రాష్ట్ర నాయకులు ఎల్.భాస్కర్**



**పలమనేరు,పెన్ పవర్,ఆగస్టు 24,**

ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి బోయ కులస్తులందరూ ఏకతాటిపై నడవాలని వాల్మీకి సంఘ నాయకులు పిలుపునిచ్చారు.ఆదివారం పలమనేరు నియోజకవర్గం లోని పలువురు వాల్మీకి సంఘనేతలు పెద్దపంజాణి మండలం రాయలపేట గ్రామపంచాయతీ నడింపల్లి గ్రామంలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజలు నిర్వహించి వాల్మీకి కులస్తులున్న గ్రామాల్లో వాల్మీకులను చైతన్య పరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు న్యాయవాది ఎల్. భాస్కర్ మాట్లాడుతూ వాల్మీకి,బోయలు ఒకే మాట,ఒకే బాట అనే నినాదంతో ముందుకు వెళితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించడానికి ముందుకు వస్తారన్నారు.కొందరు మనలో మనకే చిచ్చులు పెట్టి వర్గాలుగా విభజించి వారి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులందరూ ఏకంగా పోరాడితే కచ్చితంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందిస్తాయన్నారు. వివిధ పేర్లతో ఉన్న పలు సంఘాలు ఒకే వేదిక నుండి పిలుపునిస్తే వాల్మీకి కుల బంధువులకు భావితరాల వారికి మనం న్యాయం చేసిన వారు అవుతామని పేర్కొన్నారు.మనలో ఉన్న అనైక్యతను బట్టి పలువురు మన వాల్మీకులను పావులుగా వాడుకుంటున్నారని మనలో చైతన్యం వచ్చినప్పుడే మన ఎస్టీ పునరుద్ధరణ సులభంగా సాధించగలమన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపంజాణి మండలం వాల్మీకిసంఘ అధ్యక్షులు మాడి శంకరప్ప, పెద్దపంజాణి సింగిల్ విండో డైరెక్టర్ గంగప్ప,డాక్టర్ సుబ్రమణ్యం,మాజీ సర్పంచ్ చలపతి, నాగేశ్వరరావు,కొత్రపాటి చంద్ర,దొరస్వామి, వెంకట్ రెడ్డి,ప్రభాకర్, గుర్రప్ప,రొంటకుంట్ల నర్సింహులు,మునస్వామి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 24**

ఆదివారం గోమతి వల్లి వర్ధంతి సందర్భంగా తన కుమారుడు సెల్వి మహిళలకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సెల్వీ తన తల్లి వర్ధంతి సందర్భంగా గత ఆరు సంవత్సరాల నుండి ఈ సేవా కార్యక్రమం ప్రగతి సేవా సంస్థ ద్వారా చేపడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు ,పిడి కరిముల్లా, టీచర్ రాజయ్య, మేడనూరు సురేష్ రెడ్డి ,విఎంసి నెంబర్ వెంకటేశ్వర్లు ,కె ఆర్ ఎం పోతిరెడ్డి ,పెంచలయ్య ,కోట వెంకటేశ్వర్లు ,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ జెర్సీ ఆవిష్కరణ



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 24**

ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి టీచర్స్ క్రికెట్ లీగ్ (టిసిఎల్-2025) పోటీలు ఈ నెల 31 నుండి సెప్టెంబర్ 3 వరకు అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రభుత్వ స్టేడియంలో జరగనున్నాయి. ఇందులో 20 మండలాల జట్లు పాల్గొంటాయి. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆడిటోరియంలో జట్ల జెర్సీ ఆవిష్కరణ, ఫిక్సర్స్ కార్యక్రమం జరిగింది. అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగస్టు 31న ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ టోర్నమెంట్ ప్రారంభిస్తారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కరిముల్లా, మురళీ సింగ్, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రేపటి నుంచే రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

**శ్రీ కాళహస్తి పెన్ పవర్ ఆగస్టు 24**

శ్రీకాళహస్తిలో సోమవారం నుంచి రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు ఆర్డీవో భాను ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తిలో సుమారు 11 వేల స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. 5 రోజులు పాటు ప్రజల ఇళ్ల వద్దకే వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది వచ్చి అందజేస్తారన్నారు. ప్రతీ ఒక్కరు తమ ఇంటి వద్ద ఉండి ఈ-కేవైసీ చేసి తీసుకోవాలన్నారు. అభ్యంతరాలు ఉంటే ఎం ఆర్ ఓ దృష్టికి తీసుకురావాలని కోరారు.



# ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి మరొక వాహనదారుడికి తీవ్ర గాయాలు...









**పెళ్లకూరు, పెన్ పవర్, ఆగస్టు 24**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామ సమీపంలో గతంలో ఉన్న డీజే టైక్స్ టైల్స్ ఫ్యాక్టరీ ఎదురుగా సుమారు సాయంత్రం 6:30 సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందడంతోపాటు, మరొక వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు తొట్టంబేడు మండలం కొమ్మనగుంట గ్రామానికి చెందిన రోశయ్య(25) చిల్లకూరు గ్రామంలోని ఇటీవల వివాహం అయిన ఇంటికి వివాహ విందు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంలో సర్వీస్ రోడ్ నుంచి నాయుడుపేట వైపు వెళుతుండగా నాయుడుపేట వైపు నుండి చిల్లకూరు వడ్డె పాలెం గ్రామానికి చెందిన చామర్తి కృష్ణయ్య(39) తన ఇంటికి వస్తుండగా అదుపుతప్పి రెండు బైకులు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన కృష్ణయ్యను, రోశయ్యను స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో తలకు బలమైన గాయం తగిలిన చామర్తి కృష్ణయ్య మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మరణించిన కృష్ణయ్యకు భార్య మోహనమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలడు. పెద్ద కుమార్తె చంద్రలేఖ ఇంటర్మీడియట్ ఫస్టియర్, కుమారుడు శ్రీనాథ్ పదవ తరగతి, చిన్న కుమార్తె ప్రవీణ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కృష్ణయ్య చనిపోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరు అవుతున్నారు. వడ్డీ పాలెం గ్రామంలో ఈ సంఘటనతో విషాదఛాయలు అలుముకున్నాయి. మరో వాహనదారుడు రోశయ్య నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ సంఘటనపై పెళ్ళకూరు ఎస్సై కె. నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భగవాన్ వెంకయ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దంపతులు.







**వెంకటాచలం, (పెన్ పవర్) ఆగస్టు 24**

వెంకటాచలం మండలం గొలగమూడిలో సోమిరెడ్డి దంపతులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు. సోమిరెడ్డికి భారీ గజమాలతో ఘన స్వాగతం. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జ్యోతమ్మకు సంప్రదాయ స్వాగతం పలికిన ఆలయ ఈఓ బాలసుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు. భగవాన్ వెంకయ్య స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సోమిరెడ్డి కుటుంబసభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు. అనంతరం శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం వెంకయ్య స్వామి రథోత్సవాన్ని ప్రారంభించిన సోమిరెడ్డి. ఆలయ మర్యాదల ప్రకారం సోమిరెడ్డి దంపతులకు సత్కారం. సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి 43వ ఆరాధనోత్సాల్లో భాగస్వామిని కావడం, పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది. స్వామి వారి ఆశీస్సులతోనే ఆయనకు పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం నాకు దక్కింది. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలని, ప్రజలందరికీ మంచి జరిగి అందరూ సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరుకున్నా. వెంకయ్య స్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కొనసాగుతుండటం గొప్ప విషయం. ఆశ్రమ పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉచితంగా విద్యాభ్యాసం చేస్తున్నారు. జూనియర్ కళాశాల ప్రారంభించే సన్నాహాలు కూడా జరుగుతున్నాయి. శ్రీ వెంకయ్య స్వామి ఆశ్రమం మన సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక సేవకు సాధన శ్రీ సత్య సాయి సేవా సంస్థ





**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 24**

శ్రీ సత్య సాయి బాబా వారి 100వ జన్మదిన వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రశాంతి నిలయానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు ఏ విధమైన సేవలు అందించాలని విషయంపై తిరుపతి జిల్లాలోని సాయి సేవకులందరూ జిల్లా స్థాయి సేవాదళ్ శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్నంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఉన్న శ్రీకాళహస్తి సాయిబాబా మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారుఎం ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు చుండూరు సురేంద్ర, రాష్ట్ర సేవా కోఆర్డినేటర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర జాయింట్ సేవా కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, స్నేహలతలు పుట్టపర్తిలో చేపట్టవలసిన సేవల గురించి దిశా నిర్దేశం చేశారు. అలాగే యువతకు సంబంధించిన కార్యక్రమాలను గురించి రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ గౌతమ్ తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, జిల్లా స్థాయి సంస్థ పదాధికారులు, సమితి కన్వీనర్లు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి సమితి కన్వీనర్ పాండురంగయ్య మరియు వారి బృందం వచ్చిన వారికి తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వచ్చిన భక్తులకు సేవలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. దీనిలో ప్రశాంతి సేవా ల ప్రాముఖ్యత, ప్రశాంతి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థల మహిళా పాత్ర ,నిత్య నారాయణ సేవ, గ్రామ సేవలు, ప్రశాంతి సేవలు, శ్రీ సత్యసాయి సేవా సంస్థ యువత కార్యక్రమాలు , స్వామి వారు చూపిన మార్గంలో ఆధ్యాత్మిక సేవకు సాధన ,భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత వర్ష జన్మదిన దినోత్సవ కార్యక్రమాలు పై అవగాహన కల్పించారు. ఆఖరిన మంగళహారతో కార్యక్రమాన్ని ముగించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ...... మానవసేవే మాధవసేవ.., కావున రాబోవు శ్రీ సత్య సాయి బాబా వందవ జన్మదినోత్సవ వేడుకలకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు విచ్చేస్తారు, వారికి సేవలు చేస్తే స్వామివారి సేవ చేసినంత పుణ్యం కలుగుతుందని తెలిపారు.

# అపారమైన విశ్వాసం... అనంతమైన శక్తి... ఇదే విజయ సాధనకు మార్గాలు.. అని తెలిపిన ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి





**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , ఆగస్టు 24**

శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్నా సేవకార్య క్రమంలలో భాగంగా నేడు 165 నెల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభవంతులకు నిత్యవసరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం హెల్పింగ్ సంస్థ మీద శ్రీకాళహస్తి పట్టణ వాస్తవ్యులు గాయకుడు రచయిత గాంధీ గారు రచించిన.' మీ చేయి అందిస్తే చాలు ఏదైనా సాధిస్తాం.... హ్యాట్సాఫ్ హెల్పింగ్ హాండ్స్...' అనే పాటను ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. హెల్పింగ్ హాండ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు ,హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాషకు అభినందనలు తెలియజేస్తూ , హెల్పింగ్ హాండ్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో తాను కూడా భాగస్వామిని తనవంతు సేవా అందిస్తానని ఈ సందర్భంగా హెల్పింగ్ సంస్థ అధినేత మునీర్ భాషను కోరారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ వచ్చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకున్న ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా పేదలకు సహాయం చేయాలని సందర్భంగా కోరారు. పై కార్యక్రమంలో సంస్థ సభ్యులు గరికపాటి రమేష్, రాజేశ్వరరావు, బాబా ఫరీద్, హరి, కంట ఉదయ్, యువతరం సేవా సమితి యువకిషోర్.... మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# డేగ ఈగల్ కన్నుతో ఉలిక్కిపడ్డ బాపట్ల బిలాస్పూర్ తిరుపతి ట్రైన్ లో 8కెజిల100 గ్రాములు గంజాయి పట్టుకున్న బాపట్ల ఈగల్ టీం జాయింట్ ఆపరేషన్

**అనుమానితలను విచారిస్తున్న జిఆర్పి పోలీసులు**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 24**

ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ అకే రవి కృష్ణ ఆదేశాలమేరకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలమేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో భాగంగా ఆదివారం 3:00 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్లో బిలాస్పూర్ నుండి తిరుపతి ట్రైన్ 17481ను బాపట్ల నుండి చీరాల వరకు బాపట్ల ఆర్ పి ఎఫ్ ఎస్ఐ మనోజ్ కుమార్ రెడ్డి, బాపట్ల పట్టణ పోలీసులు ఏఎస్సై నరసింహ మూర్తి,పోతురాజు, చంద్రమౌళి,తిరుపతమ్మ, చీరాల జిఆర్పి ఎస్సై కొండయ్య,ఏఎస్సై కె శ్రీనివాస్ రావు, కానిస్టేబుల్ నాగార్జున, చీరాల ఆర్పీయఫ్ శ్రీనివాస్ రెడ్డి,బాపట్ల జిఆర్పి కానిస్టేబుల్ దేవమ్మ,స్వప్న, జి బి రమణ, డాగ్ స్క్వాడ్ టీం , ఈగల్ టీం దుర్గాప్రసాద్,సతీష్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

## ఎన్నికల మెన్ కమిటీ సభ్యులకు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికిన రావిపాటి సాయి కృష్ణ...





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 24**

గుంటూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన గుంటూరు జిల్లా పార్టీ కమిటితో పాటు పార్టీ అనుబంధ సంఘాల కమిటి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన 3- మెన్ కమిటీ సభ్యులు అయిన రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ , గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు , విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు జిడిసిసి బ్యాంక్ చైర్మన్ కిమిడి నాగార్జునకు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికి "వన్ టు వన్" జరిగిన సమావేశంలో నా యొక్క అభ్యర్ధనను తెలియజేయటం జరిగింది.

## నియోజకవర్గ, పట్టణ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కమిటీ కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 24:**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా నియోజకవర్గ, పట్టణ వాణిజ్య కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షులుగా అరవపల్లి వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా తవ్వ నాగమల్లేశ్వరరావు మరియు పట్టణ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షులుగా కొలిశెట్టి రంగనాథ్, ప్రధాన కార్యదర్శి గా ఊటుకూరి చంద్ర లను ఎన్నుకోవడం. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, కనమర్లపూడి రమేష్, కొత్త కోటేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత సేవలకు స్థానికుల సహకారం

**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 24**

వేటపాలెం మండలం పందిళ్లపల్లిలో పరిసర ప్రాంతాల, మండలాలకు చెందిన వారికి ఉచిత వైద్య సేవలు అందజేస్తున్న పమిడాల సుబ్బారావు ఇలియాస్ షారుఖాన్ కు ఆదివారం స్థానికులు సంబంధించిన మందుల కిట్లను అందజేశారు. గ్రామ పెద్దలు కోలా బలరామయ్య కుమారుడు శ్రీనివాసరావు తన తల్లి అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం 6000 రూపాయలు విలువగల గాయాలకు కట్లు కట్టేందుకు ఉపయోగపడే సామగ్రిని మందులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంధాని శ్రీనివాసరావు, ఇనమనమెల్లూరు గ్రామస్తులు మున్నూరు వెంకటేశ్వర్లు, బిట్టు విజయ లక్ష్మి వాటుపల్లి గోపాలం, పింజలవెంకటేశ్వర్లు, వేటపాలెం గ్రామస్తులు సోమన కృష్ణ, కర్ణ భాస్కరరావు తదితర పేషెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తాకట్టులో ఉన్న బంగారాన్ని తక్కువ ధరకు విక్రయిస్తామని బంగారం వ్యాపారిని మోసపూరితంగా పిలిపించి దాడి చేసి 4 లక్షల నగదు దోపిడికి పాల్పడిన కేసును ఛేదించిన వేటపాలెం పోలీసులు

### కేసు వివరాలను వెల్లడించిన చీరాల డీఎస్పీ ఏమ్.డి.మోయిన్










**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 24**

చీరాల నియోజకవర్గం లోని వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో తాకట్టులో ఉన్న బంగారాన్ని విక్రయిస్తామని మోసపూరితంగా విజయవాడకు చెందిన బంగారపు వ్యాపారిని పిలిపించి అతనిపై దాడికి పాల్పడి, చంపుతామని బెదిరించి నాలుగు లక్షల రూపాయల నగదును దోపిడి చేసిన నిందితులను వేటపాలెం పోలీసులు అరెస్టు చేసినారు. ఆదివారం వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముద్దాయిల అరెస్టుకు సంబంధించిన వివరాలను చీరాల డిఎస్పి ఎమ్.డి.మోయిన్ వెల్లడించారు.

**స్వాధీనం చేసుకున్న వాటి వివరములు**

1. రూ.3,00,000/- నగదు
2. సాంసంగ్ గెలాక్సీ ఏ35 మొబైల్
3. నేరానికి పాల్పడినప్పుడు ఉపయోగించిన ఆటో
4. నేరంలో ఉపయోగించిన కత్తులు.

**కేసు వివరాలు:** బ్యాంకులో బంగారం తాకట్టు ఉంటే వాటిని విడిపించి మార్కెట్ రేట్ ప్రకారం కొనుగోలు చేసి కమిషన్ తీసుకొని మిగిలిన డబ్బులు ఇస్తామని సోషల్ మీడియా వేదికగా విజయవాడకు చెందిన ఎస్.విఆర్ ఎస్.కే గోల్డ్ లిమిటెడ్ వారు యాడ్ పోస్ట్ చేసినారు. ఈ యాడ్ ను చూసిన వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంకు చెందిన మల్లి ట ముంగా ట మల్లెల రాజేష్ అతని ముఠా సభ్యులైన కావటి నాగరాజు, అన్నారెడ్డి ఇంద్ర , బబ్లు, మల్లి , ముంగా , మల్లెల మౌనిక , మౌనిశ, చిన్నబోతుల చంటి ఒక ముఠాగా ఏర్పడినారు.; వీరు మోసం చెయ్యాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం 4 లక్షల విలువగల బంగారం బ్యాంక్ ఆఫ్ బరోడాలో తాకట్టులో ఉందని వాటిని విడిపించి డబ్బులు ఇవ్వాలని విజయవాడకు చెందిన రెహమాన్ ను ఫోన్ ద్వారా సంప్రదిస్తారు. వారి మాటలు నమ్మిన రెహమాన్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి కొనుగోలు చేసేందుకు ది:20.08.2025 చీరాల రావడంతో అతడిని నమ్మబలికి వేటపాలెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని మల్లి రాజేష్ ఇంటి వద్దకు తీసుకు వెళ్ళినారు. ముందుగా పన్నిన పథకం ప్రకారం రెహమాన్ ను కత్తులతో భయపెట్టి, బెదిరించి అతని వద్ద ఉన్న 4 లక్షల రూపాయల నగదు, జేబులో ఉన్న డబ్బులు, శామ్సంగ్ కంపెనీ మొబైల్ ఫోన్ తీసుకొని కత్తులతో చంపడానికి ప్రయత్నించగా తృటిలో వారి భారీ నుండి తప్పించుకున్నాడు. తప్పించుకునే క్రమంలో; నుదిటిపైన రక్త గాయం అయినది. అంతటా చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరి ఇచ్చిన పిర్యాదు మేరకు వేటపాలెం ఎస్.ఐ పి.జనార్ధన్ కేసు నమోదు చేసినారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఇచ్చిన ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి ఎమ్.డి.మోయిన్ సూచనలతో చీరాల రూరల్ సిఐ పి.శేషగిరి రావు;పర్యవేక్షణలో వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్,; వేటపాలెం పోలీస్ స్టేషన్ పిఎస్ఐ జగజ్జీవనరావు రావు, స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముద్దాయిల ఆచూకీ గుర్తించి ఆదివారం అరెస్టు చేయడం జరిగింది. కేసుతో సంబంధం ఉన్న అన్నారెడ్డి మధు, అన్నారెడ్డి మహేంద్ర లు పరారీలో ఉన్నారు. వారి ఆచూకీ కొరకు విస్తృత గాలింపు కొనసాగుతుంది. రెహమాన్ ను బెదిరించి దోపిడీకి పాల్పడిన కేసును సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఛేదించి, చాకచక్యంగా ముద్దాయిలను అరెస్ట్ చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చీరాల రూరల్ సీఐ, వేటపాలెం ఎస్సై, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అభినందించారు.

# సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 24**

నరసరావుపేటలో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదివారం నాడు సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అయన మాట్లాడుతూ, మనసు ప్రశాంతంగా ఉండాలంటే ధ్యానం చేయండి, శరీరం బలంగా ఉండాలంటే వ్యాయామం చేయండి, సైకిల్ పై గడిపే అరగంట సమయం, జీవితానికి అదనంగా సంవత్సరాలను జోడిస్తుంది అని చెప్పారు. వ్యాయామం అనేది మందు కాదు, కానీ ప్రతిరోజూ చేస్తే మందులు అవసరం ఉండవు అని అన్నారు. ఫిట్ ఇండియా కార్యక్ర మంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు పల్నాడు జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సండేస్ ఆన్ సైకిల్ విత్ స్టేట్ పోలీస్ ఫోర్సెస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యం నుండి క్లాత్ టవర్, మల్లమ్మ సెంటర్, కోడెల శివప్రసాదరావు స్టేడియం, అయ్యప్ప స్వామి గుడి వరకు బస్టాండ్ మీదుగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆధునిక జీవనశైలిలో వాహనాలపై ఆధారపడటం పెరిగిపోవడంతో, శారీరక చురుకుదనం తగ్గి ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు సైకిల్ తొక్కడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం, మధుమేహం వంటి అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. జిమ్ కంటే సైక్లింగ్ సహజసిద్ధమైన వ్యాయామమని, పర్యావరణానికి హాని లేకుండా శరీరం, మనసు రెండూ సంతోషంగా ఉంటాయని వివరించారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయం నడక, యోగా లేదా ఇతర వ్యాయామాలకు కేటాయిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. క్రమం తప్పకుండా వ్యాయామం అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, ప్రశాంతమైన మనసు, ఆనందకరమైన జీవనశైలి సాధ్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామానికి కేటాయించాలని, అది వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబానికి కూడా మేలు చేస్తుందని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జె.వి. సంతోష్ , ఏఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, నరసరావుపేట పట్టణ సీఐ ఎం.వి. చరణ్, రూరల్ సీఐ పి. రామకృష్ణ, పట్టణ సీఐ ఎం. హైమా రావు, వెల్ఫేర్ ఆర్ఐ ఎల్. గోపీనాథ్, ఎం.టి. ఆర్ఐ ఎస్. కృష్ణ, అడ్మిన్ ఆర్ఐ ఎం. రాజా, ఏఎన్ఎస్ ఆర్ఐ యువరాజ్, పోలీస్ సిబ్బంది మరియు ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని ముగ్గురికి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ. ఎమ్మెల్యే నసీర్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.24**

సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని అని, గుంటూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆదివారం ముగ్గురు లబ్ధిదారులకు రూ.5 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా నిధులు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చినా ఆదుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కాలంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో అధునాతన వైద్య పరికరాలు సమకూర్చామని తెలిపారు. వివిధ విభాగాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని అన్నారు.

## రైలులో తరలిస్తున్న మాదకద్రవ్యాలు స్వాధీనం



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 24**

రైలులో అక్రమంగా తరలిస్తున్న మాదక ద్రవ్యాలను ఈగల్ సెల్ బాపట్ల టీం సభ్యులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం బాపట్ల రైల్వే స్టేషన్ నుంచి పూరి-తిరుపతి ఎక్స్ ప్రెస్ లో ఈగల్ సెల్, రైల్వే పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. రైలులో అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశామన్నారు.

## రోడ్డు మార్గం కల్పించాలని వినతి

### శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి
### సీతారామపురం .. పంఢ్రంగి గ్రామం





**సీతారాంపురం పెన్ పవర్-ఆగస్ట్ 24**

సీతారాంపురం మండలంలోని సీతారాంపురం గ్రామపంచాయతీ లోని పాంఢ్రంగి గ్రామంలో ఉన్న శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి గుడి ఇక్కడ కొలువై ఉంది. ఈ గుడి శ్రీకృష్ణదేవరాయల కాలంనాటిదని చరిత్ర ఉంది. ఆ కాలంనాటి చెరువు కూడా దీనికి సంబంధించిన చరిత్ర చెబుతుంది. ఇక్కడ ఏట అంగరంగ వైభవంగా తిరునాళ్లు జరుగుతాయి. ఐదు రోజులపాటు జరిగే ఈ తిరునాళ్లు చుట్టుపక్క గ్రామాల్లే కాక పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి వస్తారు. ఇక్కడ పారువేట ఎంతో వైభవంగా జరిపిస్తారు. అలాంటి చరిత్ర కలిగిన ఈ ఆలయానికి సీతారామపురం నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉంది. రెండు మార్గాల గుండా ఈ గుడికి చేరుతారు. భక్తులు వెళ్లడానికి మార్గం సరిలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. పాంఢ్రంగి గ్రామంలో నుంచి వెళ్లడానికి భక్తులు కొద్దిగా ఇబ్బంది పడుతున్నారు. మెయిన్ ద్వారం గుండా వెళ్లడానికి కొద్ది దూరం రోడ్డు మరికొద్ది దూరం రోడ్డు సరిలేక భక్తులు ఇబ్బంది పడుతూ నడిచి వెళ్లాలంటే పాములు పురుగులు తిరగడం వల్ల భక్తులు భయాందోళనకు ఆందోళన చెందుతున్నారు. కావున అధికారులు. మరియు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దీనిపై స్పందించి ఆ మార్గాన్ని సరిచేయాలని గ్రామవాసులు మరియ భక్తులు కోరుకుంటున్నారు.

# హద్దులు దాటితే చర్యలు తప్పవు చల్లపల్లి

**సి ఐ ఈశ్వరరావు**

**డి జె లకు అనుమతి లేదు**





**చల్లపల్లి, పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 24**

ఆదివారం సాయంత్రం చల్లపల్లి సి ఐ కె ఈశ్వరరావు ఎస్ఐ సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బంది తో వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాటు చేసిన పందిరిలను సందర్శించి యువతకు తగు సూచనలు చేశారు వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా పోలీసు అధికారులు ఆదివారం సాయంత్రం అనుమతించిన వినాయక పందిరిల వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ - ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసులకు సహకరించాలని యువత మద్యం సేవించి ర్యాలీలు లాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వినాయకుల పందిరిల వద్ద యువత డీజే లు మైక్ సెట్ లో పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని తగు సూచనలు చేశారు ప్రజల భద్రత కోసం ప్రతి క్షణం పోలీస్ టీం పరివేక్షణలో ఉంటుందని యువతకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్సై సుబ్రమణ్యం ట్రైనింగ్ ఎస్సై పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని ముగ్గురికి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ -ఎమ్మెల్యే నసీర్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.24**

సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని అని, గుంటూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆదివారం ముగ్గురు లబ్ధిదారులకు రూ.5 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా నిధులు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చినా ఆదుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కాలంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో అధునాతన వైద్య పరికరాలు సమకూర్చామని తెలిపారు. వివిధ విభాగాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని అన్నారు.

# విజిలెన్స్ అధికారుల తనిఖీలు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 24**

నాదెండ్ల : మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో ఉన్న ఎరువులు గోదాములను రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ , గుంటూరు అధికారులైన సి ఐ కె.చంద్రశేఖర్ , ఏవో ఆదినారాయణ స్థానిక మండల వ్యవసాయాధికారి టి శ్రీలత తో కలిసి తనిఖీ చేయటం జరిగింది.భౌతిక నిల్వలు, బుక్ బ్యాలెన్స్ , ఆన్లైన్ నిల్వలను పరిశీలించటం జరిగింది.అన్ని సరిగా ఉన్నవని ధృవీకరించారు.ఎరువుల దుకాణాదారులు ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరకు ఎరువులు అమ్మిన,కృత్రిమ కొరత సృష్టించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## నియోజకవర్గంలో మిన్నంటిన సంబరాలు

## నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 24**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, పొదిలి పట్టణంలోని బస్టాండ్ ఎదుట కందుల విగ్నేష్ రెడ్డి 25 అడుగుల భారీ కటౌట్లను అభిమానులు ఏర్పాటు చేశారు. మార్కాపురం నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఫ్లెక్సీలు , అన్నదాన వితరణలు, కేక్ కటింగ్ లు తెలుగుదేశం కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తెలుగుదేశం కార్యకర్తలు కందుల విగ్నేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఆయన మాతృమూర్తి కందుల వసంతలక్ష్మి స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల పాఠశాలలో ఉదయాన్నే అల్పాహారం స్వయంగా పిల్లలకు వడ్డించారు. నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, కందుల రోహిత్ రెడ్డి ,కందుల వేణుగోపాల్ రెడ్డి పట్టణంలోని గడియార స్తంభం వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం అల్పాహార వితరణ చేశారు.



అనంతరం కందుల వేణుగోపాల్ రెడ్డి మార్కాపురం లోని జనరల్ హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్ లు ,పండ్లు పంపిణీ చేశారు. పట్టణ




అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో కందుల నారాయణరెడ్డి అభిమానులు, కందుల కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్మయ శ్రీగిరి బాలవిహార్ (సిఎస్బీ) రెండవ వారం విజయవంతం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 24**

శ్రీగిరిలోని చిన్మయ మిషన్ మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో ప్రారంభించిన చిన్మయ శ్రీగిరి బాలవిహార్ (సిఎస్బీ) కార్యక్రమం రెండవ వారం కూడా ఘన విజయం సాధించింది. ఈ వారాంతపు కార్యక్రమం పిల్లలకు ఆధ్యాత్మిక విద్యతో పాటు వినోదాన్ని పంచుతోంది. ఈ వారం సెషన్‌లో పిల్లలు ఆసక్తికరమైన కార్యకలాపాల్లో పాల్గొన్నారు. యోగా సెషన్‌లు, కళా కార్యక్రమాలు, మరియు సమూహ అభ్యాసాల్లో చురుకుగా పాల్గొంటూ, విలువైన జీవిత పాఠాలను నేర్చుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన దరఖాస్తుదారులు ఈ కార్యక్రమం యొక్క విజయాన్ని, సనాతన ధర్మం పట్ల సమాజంలో ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నాయి. అదనపు ఎస్ పి కె.నాగేశ్వరరావు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులను నిర్వాహకులను అభినందించారు. పిల్లలు రామాయణంలోని పాత్రలను చిత్రాలుగా గీసి తమ సృజనాత్మకతను, ఇతిహాసంపై తమకున్న అవగాహనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి, పిల్లల నైతిక విలువలను, మరియు మొత్తం శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో సాగుతోంది. పిల్లలకు ఉచిత ఆధ్యాత్మిక తరగతులు అని తెలుపుతూ ఉన్న ఒక ప్రముఖ బ్యానర్, ఈ భాగస్వామ్యాన్ని తెలియజేసింది. ఇది యువ మనస్సులలో బలమైన విలువలను, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడింది. బాధ్యతాయుతమైన, సద్గుణ సంపన్నులైన పౌరులుగా ఎదగడానికి పిల్లలకు సహాయపడాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా బాలవిహార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. శ్రీగిరిలో దీని రెండవ వారం విజయం, భవిష్యత్ తరాలను పోషించడంలో సమాజం యొక్క నిబద్ధతకు నిదర్శనం.

# గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించే లక్ష్యంగా బోరు పాయింట్ ఏర్పాటు

**సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, బొబ్బూరి రమేష్**





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 24**

మండల కేంద్రంలో జండా బావి దగ్గర గల బోరు చెడిపోవడంతో గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించి వెంటనే ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్పంచ్ శ్రీరాం పద్మావతి, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్ నూతన బోరు పాయింటు వేయించి మోటార్ ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం ను కల్పించారు అనంతరం మురికి కాలువలు నిండిపోవడంతో సి ఎస్ పురం నుండి పామూరు వెళ్లే రోడ్డు పైకి నీరు చేరి రోడ్డుపై వెళ్లే వాహనాదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి వెంటనే జెసిబి తో సైడు కాలువలను శుభ్రపరిచే చర్యలు చేపట్టి మురికి నీరు బయటకి పంపించారు ఈ సందర్భంగా ప్రజలు వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, జగన్నాథం లక్ష్మీదేవి, మండల టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు కూటగుళ్ళ మహబూబ్ బాషా, సంగిశెట్టి వాసు, రేనాటి వెంకటేశ్వర్లు, బలబద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నిండా ముంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మండల బూత్ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి**










**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 24**

మండల పరిధిలోని జమ్మి దోర్నాల గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మిదారుల సర్పంచి కొంగరి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజలకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై వివరించారు. ఈ సందర్భంగా మండల బూత్ కన్వీనర్ జి .రమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో అబద్ధపు హామీలను ప్రజలకు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు పథకాలను ఎగ్గొట్టే కార్యక్రమం చేపట్టారని ఆయన దుయ్య బ ట్టారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఆడబిడ్డ నిధి దీపం పథకం శ్రీ శక్తి తదితర పథకాల పేరుతో ప్రజలను మోసగించి ప్రజలకు వాటి ఫలాలను అందించకుండా ఇప్పటికే ఒక సంవత్సరకాలం ఎగ్గొట్టడం జరిగిందని అదేవిధంగా అరకొరగా పథకాలను అమలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ కూటమి మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటి కార్యక్రమాన్ని చేపట్టి స్కానర్ ద్వారా ప్రతి కుటుంబానికి వెళ్లి వారికి అందినటువంటి ఫలాలు రావలసినటువంటి ప్రతిఫలాల గురించి వివరంగా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కనుక ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ఉధృతంగా కొనసాగుతుందని ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండ కట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బోయపాటి ఆవులయ్య. చాట్ల గంగయ్య. బాలు. రాజేష్. మండల సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి సోషల్ మీడియా సభ్యులు వైఎస్ఆర్సిపి కార్యకర్తల అభిమానులు తరగతులు పాల్గొన్నారు.